ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 164 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం

### క్యాబినెట్‌లో అయిదుగురికి స్థానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ఆతిశీ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమెతోపాటు ఆప్ నేతలు గోపాల్‌రాయ్, కైలాశ్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్, అహ్లావత్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆతిశీ ఢిల్లీకి ఎనిమిదో ముఖ్యమంత్రి కాగా, అత్యంత పిన్న వయస్కురాలైన సీఎంగా ..మిగతా 2లో

# జమిలి ముసుగులో
# దేశాన్ని కబలించే కుట్ర

## ఏచూరి ఉండివుంటే ఇలాంటి వాటిపై పోరాడేవారు

### ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది
### సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సీఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు. కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి సేవలు మరువలేనివని, దేశంలో అందరికీ సుపరిచితులయ్యారని చెప్పారు. సీతారాం ఏచూరి లోటు పూడ్చలేనిదని సిఎం అన్నారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని ..మిగతా 2లో



## కాశ్మీర్‌లో మూడు కుటుంబాల పెత్తనం

### వారికి బుద్ధి చెప్పాల్సిన సమయమిదే
### ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

శ్రీనగర్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): జమ్మూలో మూడు కుటుంబాలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం హింసను ప్రేరేపించాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బు÷-లలెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయని షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించు కుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు.

## అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

### నమ్మిన సిద్దాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్ ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
### రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి ..మిగతా 2లో



## అమెరికా చేరుకున్న ప్రధాని మోదీ

### ఫిలాడెల్ఫియా ఎయిర్‌పోర్ట్‌లో అఖండ స్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కలర్‌ఫుల్‌గా ప్రారంభమయ్యింది. చారిత్రాత్మక నగరమైన ఫిలాడెల్ఫియా ఎయిర్ పోర్ట్‌లో మోదీకి ఘనస్వాగతం లభించింది. క్వాడ్ సదస్సుకు హాజరవుతారు మోదీ. ఆదివారం(సెప్టెంబర్ 22) న్యూయార్క్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమవుతారు. మూడోసారి ప్రధాని గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అమెరికా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. ఫిలాడెల్ఫియా ఎయిర్‌పోర్ట్‌లో గ్రాండ్ వెలకమ్ లభించింది. ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో ఆయనకు స్వాగతం పలికారు. ఎన్ఆర్ఐలకు ఆటో గ్రాఫ్‌లు ఇచ్చారు మోదీ.. వాళ్లిచ్చిన బహు మతులను స్వీకరించారు. డెలావర్‌లో జరిగే క్వాడ్ దేశాధినేతల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. మూడు రోజుల పాటు అమెరికాలో మోదీ పర్యటన కొనసాగుతుంది. అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో మోదీ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరుపుతారు. డ్రోన్ డీల్‌పై కూడా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగే అవకాశముంది. ఈ సదస్సును అమెరికా అధ్యక్షుడు జో బైడన్ ఏర్పాటు చేశారు. ఆదివారం యార్క్‌లో జరిగే ప్రవాస ..మిగతా 2లో

## అరికెపూడి నేతృత్వంలో తొలిసారి పీఏసీ భేటీ

### సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్.. ఛైర్మన్ నియామకమే తప్పన్న ప్రశాంతరెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): తొలిసారి ఏర్పడ్డ పిఏసి భేటీని విపక్ష బిఆర్ఎస్ బహిష్కరించింది. తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో పీఏసీ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. పీఏసీ సమావేశాన్ని భారాస సభ్యులు బహిష్కరించారు. ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించడంపై శ్రీధర్‌బాబును నిలదీశారు. పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించామని భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఎంపిక అప్రజాస్వామికంగా జరిగిందన్నారు. ఇటీవల పీఏసీ ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించ డాన్ని భారాస నేతలు విమర్శించారు. ఈక్రమంలో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకున్నారు. అరికెపూడి నియామకం తరవాత శనివారం తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ..మిగతా 2లో

## టీటీడీకి విజయ డెయిరీ లేఖ




### స్వచ్ఛమైన ఉత్పత్తులను అందజేస్తాం
### టీటీడీ ఈవోకు ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ విజయ డెయిరీ ..మిగతా 2లో



### 8,888 కోట్ల రూపాయల
## అమృత్ టెండర్ల కుంభకోణం

### సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సీఎం
### బీజేపీ ప్రభుత్వం విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రభాత ఉదయం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు ..మిగతా 2లో

# జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

మొదటి పేజీ తరువాయి...

వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఉపాధి హామీ, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని ఈ రోజుల్లో సీతారాం ఏచూరి ఒకే పార్టీలో ఉన్నారని... ఉన్నత కుటుంబంలో పుట్టి.. అణగారిన వర్గాల వారి కోసం సీతారాం ఏచూరి పోరాడారని అన్నారు. సీతారాం ఏచూరి జీవితం యువనాయకులకు ఆదర్శమని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను,సీతారాం జేఎన్ యూలో చదువుకున్నామని ..అక్కడే వారితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఇందిరాగాంధీ యూనివర్శిటీకి వీసీ గా ఉన్నారని.. ఆమె రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చామన్నారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి.. ఎత్తివేసిన తరువాత కాలేజీలో చేరామన్నారు. ఏచూరికి హైదరాబాద్ లోనే వామపక్ష భావాలు ఉండేవని.. ఆయన మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షులుగా పనిచశారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. క్యాంపస్ లో విద్యార్యుల అణచివేత ఉండొద్దని పోరాటం చేశారు సెక్యూలర్ ప్రజాస్వామిక విలువలు కాపాడటానికి అన్ని పార్టీలను ఏకం చేయడానికి ఏచూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. తేడాలు పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే ఏచూరికిచ్చే నివాళి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విచ్ఛిన్నం చేసే



ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు విషయాలు ఏచూరి మన ముందు నిర్దేశిరచిన లక్ష్యాలు అని చెప్పారు. తేడాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే మన ఏచూరికి ఇచ్చే నివాళులు అని అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం రవీంద్రభారతిలో సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు.



# అరికెపూడి నేతృత్వంలో తొలిసారి పీఏసీ భేటీ

మొదటి పేజీ తరువాయి...

తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్న అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, బానుప్రసాద్‌రావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజరయ్యారు. అసెంబ్లీ కమిటీలో హాల్‌లో జరిగిన సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి వివాదం మొదలైంది. అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్న్‌గా నియమించడంపై బీఆర్‌ఎస్ సభ్యులు నిలదీశారు. ఎంపిక తీరు సరిగా లేదని వాగ్వాదానికి దిగారు. ఈ నియామకంలో కక్షపూరితంగా వ్యవహరించారని అందుకే ఈ భేటీని బహిష్కరిస్తున్నట్టు ప్రశాంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎవర్నీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణం తీసుకున్నట్టు వెల్లడించారు. ఋాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కొన్ని కమిటీలు ఉంటాయి. వాటిలో ఒకటే ఈ ప్రజాపద్దుల కమిటీ. ఇందులో 9 మంది సభ్యులు ఉంటారు. ఇందులో ఛైర్మన్ పదవి మాత్రం ప్రతిపక్షంలో ఉన్న ప్రధాన పార్టీకి లభిస్తుంది. సభ్యుల సంఖ్య కూడా ఆయా పార్టీల సంఖ్యాబలం బట్టి కేటాయిస్తారు. ఇక్కడే వివాదం నెలకొంది. అధికారంగా కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తికి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడంపై బీఆర్సీ మండిపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలంతో పార్టీ మారిన వ్యక్తులను టా÷-గ్గ÷ట్ చేశారు. దీంతో రెండు రోజుల పాటు మెదక్ అంతా అల్లాడిపోయింది.



# ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి...

ఆమె రికార్డులకెక్కారు. అలాగే, ఢిల్లీ పీఠాన్ని అధిష్టించిన మూడో మహిళగానూ మరో ఘనత సాధించారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఆతిశీ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను కలిశారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆతిశీ 5 నెలలు మాత్రమే ఢిల్లీ సీఎంగా ఉండనున్నారు.

### కేజ్రీవాల్‌ను తిరిగి సీఎం పీఠంపై కూర్చోబెట్టాలి

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చేసిన తొలి ప్రసంగంలో ఆతిశీ తన మెంటార్, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఇప్పుడు మన ముందున్న ఏకైక కార్యం కేజ్రీవాల్‌ను తిరిగి అధికారంలోకి తేవడమేనని అన్నారు. 'ఈ రోజు ముఖ్యమంత్రిగా నేను ప్రమాణ స్వీకారం చేశా. అయితే సీఎంగా కేజ్రీవాల్ లేకపోవడం మా అందరినీ ఉద్విగ్న పరిచింది. మేమందరం ప్రస్తుతం చేయాల్సిన ఏకైక పని కేజ్రీవాల్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే' అని ఆతిశీ అన్నారు.

# అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీగుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెల్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.





# గ్రీన్‌కార్డు హోల్డర్లకు శుభవార్త

## 36 నెలలకు వ్యాలిడిటీ పొడిగింపు

వాషింగ్టన్,సెప్టెంబర్21(ఆర్ఎన్ఎ): అమెరికాలో శాశ్వత నివాసం పొందుతున్న గ్రీన్‌కార్డుదారులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పర్మనెంట్ రెసిడెంట్ కార్డుల వ్యాలిడిటీ కాలాన్ని మరింత పొడిగించింది. గతంలో గ్రీన్‌కార్డు గడువు తీరినప్పటికీ .. మరో 24 నెలల పాటు దాని వ్యాలిడిటీ పొడిగించేవారు. ఇప్పుడు దీన్ని 36 నెలలకు పెంచినట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ వెల్లడిరచింది. దీంతో గ్రీన్‌కార్డు రెన్యువల్ కోసం ప్రయత్నిస్తున్న వారికి ఊరట లభించినట్లైంది. సాధారణంగా అమెరికాలో గ్రీన్‌కార్డులు పొందినవారు ప్రతీ పదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. ఇందుకోసం కార్డు గడువు తీరిపోయే కాలానికి ఆరు నెలల ముందే ఐ90 ఫామ్‌ను సమర్పించాలి. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి కార్డు వ్యాలిడిటీని 24 నెలలు పొడిగిస్తూ రిసీట్ నోటీసు ఇస్తారు. దీంతో గ్రీన్‌కార్డు గడువు తీరిపోయినా.. ఈ నోటీసుతో వారికి చట్టబద్ధమైన నివాస హోదా కొనసాగుతుంది. కొత్త కార్డు జారీ అయ్యే వరకు ఉద్యోగాలు, ప్రయాణాల సమయంలో వారు దాన్ని లీగల్ స్టేటస్ ప్రూఫ్‌గా వినియోగించుకోవచ్చు. తాజాగా ఈ గ్రీన్‌కార్డు అదనపు వ్యాలిడిటీని 36 నెలలకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో కొత్త కార్డుల కోసం వేచిచూసే వారు మరింతకాలం చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదాను కొనసాగించేందుకు వీలు లభించినట్లవుతుంది. అయితే, కండిషనల్ రెసిడెన్సీ తీసుకునేవారి గ్రీన్‌కార్డుల గడువు రెండేళ్లపాటే ఉంటుంది. వీరికి తాజా పొడిగింపు వర్తించదు. వీరు ముందుగా నివాస హోదాపై ఉన్న కండీషన్స్ తొలగించుకునేందుకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. కార్డు గడువు తీరే 90 రోజుల్లోపు దీన్ని చేసుకోవాలి. దరఖాస్తు అనుమతి పొందితే.. వారికి 10ఏళ్ల కాలానికి గ్రీన్‌కార్డు లభిస్తుంది.

# టీటీడీకి విజయ డెయిరీ లేఖ

మొదటి పేజీ తరువాయి...

తెలిపింది. ఈ మేరకు తితిదే ఈవో జె.శ్యామలరావుకు లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పశుసంవర్ధకశాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ ప్రసిద్ధి చెందింది. వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులు సరఫరా చేసిన చరిత్ర ఉంది. విజయ డెయిరీ ఉత్పత్తుల్లో నాణ్యత నిర్ధరించడంతో పాటు లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతోంది. తితిదేకు అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి మా సంస్థ సన్నద్ధతలను తెలియజేస్తున్నాం. విజయ డెయిరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాలో స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుంది. దేవస్థానం, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని లేఖలో పేర్కొన్నారు. విజయ డ్కెరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డ్కెరీ సంస్థ సన్నద్ధతను తెలియజేశారు. విజయ డ్కెరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి...

భారతీయుల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. దాదాపు 14 వేల మంది ప్రవాస భారతీయులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. ప్రవాస భారతీయుల సదస్సు ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్, స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శిస్తారు. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభలో మోదీ కీలక ఉపన్యాసం ఇవ్వనున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ మోదీ పర్యటన చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. అటు డెమోక్రటిక్ పార్టీ నేతలతో పాటు ఇటు రిపబ్లికన్ పార్టీ నేతలతో మోదీ సమావేశమయ్యే అవకాశముంది. దీనితో పాటు ఆయన తన పర్యటనలో కొన్ని ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనున్నారు.

# 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి...

అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.

# చెరీస్ హాస్టల్ బాలికలను నగరంలోని
# ప్రభుత్వ బాలికల సధనంకు తరలింపు

బుద్వేల్, సెప్టెంబర్21(ప్రభాత ఉదయం): కిస్మత్ పూర్ డిఫెన్స్ కాలనీలో గల చెరీస్ బాలికల హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థినీలను రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నగరంలోని ప్రభుత్వ బాలికల సదనంలో చేర్పించారు. హాస్టల్ వార్డెన్ కొడుతుంది... మేము హాస్టల్ కు వెళ్ళమని శుక్రవారం సాయంత్రం 16 మంది విద్యార్థినీలు తాము చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఇన్స్ పెక్టర్ క్యాస్త్రో చెరిస్ హాస్టల్ వార్డెన్ సునీత, నిర్వాహకురాలు నీలిమ లను పిలిపించి మాట్లాడారు. అయిన విద్యార్థినీలు హాస్టల్ కు వెళ్ళమని భీష్మించుకు కూర్చున్నారు. వారి తల్లులు కూడా తమ బిడ్డలను తిరిగి హాస్టల్ కు పంపమని, తమ స్వగ్రామాలకు తీసుకు వెళ్తామని చెప్పారు.




**విద్యార్థినీలు ప్రభుత్వ బాలికల సధనం కు తరలింపు :**

విద్యార్థినీలు తమ హాస్టల్ కు వెళ్ళమని పోలీస్ స్టేషన్ కు వచ్చిన విషయాన్ని రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తెలుసుకుంది. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ బుద్వేల్ లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి విద్యార్థినీలను నగరంలోని ప్రభుత్వ బాలికల సదనంకు తీసుకువెళ్లారు. శనివారం బాలికల తరపున రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థినీలు కొట్టిన వార్డెన్, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సిబ్బంది బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులతో మాట్లాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.




**ఫిర్యాదు వచ్చింది: ఇన్స్ పెక్టర్ క్యాస్త్రో**

చెరీస్ హాస్టల్ వార్డెన్, నిర్వాహకులలై విద్యార్థినీలు ఫిర్యాదు చేశారని వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తాము.



## దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర చైతన్య సభ వాల్ పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

కొత్తకోట, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులు ధనుష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారి చేతుల మీదుగా దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర చైతన్య సభ వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానీతులుగా మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయోజ్ , ఉమ్మడి జిల్లా బిఆరెయిస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ , కొత్తకోట మాజీ సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి , బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు సుభాష్ హాజరయ్యారు. ఈ నెల 27 న హైదరాబాద్ మహా నగరంలోని రవీంద్ర భారత్ లో జరగబోయే దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర చైతన్య సభకు దళిత జర్నలిస్టుల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ కుమార్, అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షులు ఇశ్రాయిల్, బిఆరెయిస్ యూత్ మండల అధ్యక్షులు పద్మ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్, దళిత జర్నలిస్టులు ఈశ్వర్, వినోద్ కుమార్, సత్యన్న, సుజ్ఞానం, కృపదానం, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులపై వేధింపులు ఆపాలి: రుద్ర కుమార్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19(ప్రభాత ఉదయం) సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండల కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ... సిఐటియు రాజేంద్రనగర్ మండల సీనియర్ నాయకులు భాస్కర్ ఇరువురు మాట్లాడుతూ ... హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎమ్ ఎస్ డబ్ల్యూ లిమిటెడ్ 11 రామ్ కి గ్రూప్ కాటేదాన్ డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న జోగు శ్రీనివాస్ అనే కార్మికుడు గత రెండు సంవత్సరాల కాలం నుండి ఈ సంస్థలో పనిచేస్తున్నాడు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు అతనికి సంబంధించి రోజువారి పనిలో భాగంగా అతను నడుపుతున్న టిప్పర్ రిపేరు , వెల్డింగ్ పనులు చేయించమని గత మూడు నెలల నుండే కాటన్ డంపింగ్ యార్డ్ వెహికల్ ఇన్చార్జిలకు , ఇతర ఇన్చార్జి లకు చెప్పడం జరిగింది. అయినా వారు పట్టించుకోకుండా తను నడుపుతున్న టిప్పర్ వెహికల్ ని సంబంధించి కనీసం హెల్పర్ను కూడా ఇవ్వకుండా నడపమని చెప్పడం జరిగింది అతను అలా వి ధులు నిర్వహిస్తున్న సందర్భంలో భాగంగా ఈనెల 13వ తేదీన ఉదయం 8:30 గంటలకు కాటేదాన్ డంపింగ్ యార్డ్ నుండి అత్తాపూర్ కు వెళ్లే దారిలో ఎస్బిఐ బ్యాంకు దగ్గర వెళ్తున్న సందర్భంలో అకస్మాత్తుగా వెనకాల ఉన్న డోరు వెల్డింగ్ విరిగి తిరిగి పోయింది వెనకాల వస్తున్నటువంటి కారు పైన పడి అతని కారు డ్యామేజ్ అయింది ఆ యాక్సిడెంట్ కు కార్మికుడు జోగు శ్రీనివాస్ కు సంబంధం లేదు బండి రిపేరు చేయనందువల్ల డంపింగ్ యార్డ్ రామ్కీ గ్రూప్ సంస్థదే దీనికి బాధ్యులు అలా కాకుండా కార్మికుడిని వెనకాల వస్తున్న కారు యజమాని ఆ టిప్పర్ ని తాళం చేయి తీసుకుని కార్మికుడు జోగు శ్రీనివాస్ నడుపుతున్న వెహికల్ ను.తీసుకెళ్లడం జరిగింది అతి విషయాన్ని డంపింగ్ యార్డ్ అధికారులకు తెలియజేయగా డంపింగ్ యార్డ్ అధికారులు నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో మాకు టిప్పర్ను తీసుకువచ్చి ఇవ్వాలని ఆ రోజు నుంచి ఇప్పటివరకు రోజు వేధిస్తున్నారు. శనివారం సిఐటియు రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎం ఎస్ డబ్ల్యూ లిమిటెడ్ 11 ఇన్చార్జి జోనల్ మేనేజర్ రాజ్ కరణ్ సింగ్ , నరసింహారెడ్డి కి వినతిపత్రం ఇస్తూ కార్మికుడిని వేధింపులకు గురి చేయకుండా రోజువారి విధులు మనశ్శాంతిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ కార్మికులు శ్రీరాములు ,ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి: రజనీ సాయి చంద్

కొత్తకోట, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని శిశుమందిర్ కాలనీ లో 8వార్డులో గణేష్ పూజా కార్యక్రమంలో రజిని సాయిచంద్ పాల్గొన్నారు. ఘనంగా రాష్ట్ర తెలంగాణ మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసి రజిని సాయి చందు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మదనాపురం మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి ఎల్ఐసి కృష్ణ గౌడ్. 8 వార్డ్ సరస్వతి శిశు మందిర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కలుషితం చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి

బుద్వేల్, సెప్టెంబర్21 (ప్రభాత ఉదయం) : భారతీయులందరూ ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డుని కలుషితం చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ డిమాండ్ చేసారు. పవిత్రమైన లడ్డు తయారీకి వినియోగించే నెయ్యిలో చేపల కొవ్వుతో పాటు ఇతర జంతువుల కళేబరాల నుంచి సేకరించిన నూనెను కలపడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ముఖ్య నాయకులు అధికారులపై ప్రభుత్వం విచారించి వారికి శిక్షపడేలా చూడాలని కోరారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా చేసిన వారిని ఎట్టి పరిస్థితిలో క్షమించ రాదని కోరారు.


బండారి బాలకృష్ణ



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

## వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు

బుద్వేల్, సెప్టెంబర్21(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తాలోని ఐబీ ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గణేష్ నిమజ్జనం విజయవంతం గా జరగడానికి సహకరించిన అధికారులకు సన్మాన కార్యక్రమం చేశారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్, సైబరాబాద్ గణేష్ ఉత్సవ కన్వీనర్ బద్దం మహిపాల్ రెడ్డి , రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్, జాయింట్ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి , చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ మల్లా రెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్. ట్రాఫిక్ ఏసిపి బాలాజీ , సిఐ కాస్ట్రో మైలార్దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్ పి. నరేందర్, అధికారులు పూనమ్, జోహార్, డి సత్యనారాయణ, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు, అత్తాపూర్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్, ఎన్.జగన్, ప్రకాష్, ఈ వేణు గోపాల్, రఘుమారెడ్డి. పవన్ రాజ్. జంగయ్య. స్వామి.పెంటయ్య. డి యడగిరి వై గోపాల్. భాస్కర్ యాదవ్ లక్ష్మి నారాయణ. శశి. అరుణ్. కిరణ్. రమాదేవి. టి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి లడ్డూలలో అపవిత్రతకు కారణమైన వారిని బహిరంగంగా ఉరి తీయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ డిమాండ్

శంషాబాద్,సెప్టెంబర్ 20 (ప్రభాత ఉదయం) ప్రపంచంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటిగా వెలుగుతున్న ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హిందూ ధార్మిక సిద్ధాంతాన్ని నాశనం చేశాడని ఆయన ఆరోపించారు, ఇందుకు నిదర్శనం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో ప్రసాదంలో జరిగిన కల్తీ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుందని తిరుమల లడ్డుకు ఉన్నా ప్రాధాన్యతను వైయస్ ప్రభుత్వం పూర్తిగా దిగజార్చిందని అన్నారు . స్వామివారి నిత్య కళ్యాణం లో కైంకర్యంలో లోపాలు గత వైయస్ జగన్ ప్రభుత్వంలో జరిగినట్లు పరిశోధన మండలి జరిపిన విచారణలో బయటపడిందని బొక్క వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. , గత ప్రభుత్వంలో తిరుమల కొండపై మాడవీధులలో మెట్ల మార్గంలో చెప్పులు లేకుండా భక్తులు తరతరాలుగా నడకబాటన దర్శనానికి పోతున్న విధానాన్ని జగన్ స్వస్తి పలికి చెప్పులతో మాడవీధుల గుండా, తిరుమల కొండపై, రక్షకబటులు ,బ్రోకర్లు, చెప్పులు ధరించి దర్జాగా తిరుమల కొండలపై తిరుగుతూ పవిత్రతను. కలుషితం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిని గుర్తించి బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి వెంకన్నకు పెరుగుతున్న ఆదరణను భరించలేక ఓర్వలేక వైయస్ జగన్ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రోజురోజుకు క్రైస్తవ ప్రార్థన మందిరంగా చేయడానికి కుట్ర చేశాడని ఆయన ఆరోపించారు, లడ్డు తయారీలో కల్తీ వస్తువులు నెయ్యి కలపడమే కాక ప్రతి ప్రసాదంలో కల్తీ రాజ్యమేలిందని బుక్క వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.







ఉప్పర్‌పల్లిలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

## భారీ సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు చేపడతాం:

### బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్ర నగర్, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి భారీ స్థాయిలో సభ్యత్వాన్ని చేపడతామని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ జనతా పార్టీ అసెంబ్లీ రాజేంద్రనగర్, డివిజన్ ఉప్పరపల్లి పోలింగ్ బూత్ నంబర్ 181 బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... యాదవ రెడ్డి నగర్ ఉప్పరపల్లి లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాము సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తా ఉంటే ప్రజలు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. దేశంలో ప్రధా ని నరేంద్ర మోడీ పాలనపట్ల దేశ అభివృద్ధి పట్ల ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూచేటట్టు నరేంద్ర మోడీ కృషి ఎంతో గొప్పదని ప్రపంచ దేశంలో అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ ఆరు సంవత్సరాల ఒకసారి వచ్చే సభ్యత కార్యక్రమం ఈసారి ఆదిత్య సంఖ్యలో పోలింగ్ బూత్ కు 200 చొప్పున సభ్యత్వం చేయాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి పిలుపుమేరకు సభ్యత్వ కార్యక్రమం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో బి జె పి నాయకులు ఎస్ విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, కీర్తి సీను ,మోహన్ రెడ్డి పుస్తకాల నర్సింగ్ రావు పవన్ ,రాజ్ పాల్ రెడ్డి నర్సింగ్ ,మహేష్ , శివ సాయి అరవింద్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సభాయ్ కుంటను ఆధునీకరణ పనులు చేపట్టండి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ నర్సా బాయ్ కుంట ను ఆధునికరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పనులు చేపట్టని వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. శనివారం మైలార్దేవరపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో ప్రజా సమస్యలపై జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ బస్తీలో సమస్యలపై నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిహెచ్ఎంసి , జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి సమస్యలపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందించి బస్తీ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్, జలమండలి జిఎం సాయి లక్ష్మి, ఈ ఈ నాగేందర్ ,విద్యుత్ అధికారులు బస్తివాసులు పాల్గొన్నారు.



నర్సా బాయ్ కుంట వద్ద అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# ఘనంగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



శివాలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు



పార్టీ నాయకులు,అభిమానుల మధ్య జన్మదిన కేక్ కట్ చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి



గజమాలతో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జ్యోతి దంపతులను సన్మానిస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు

### ప్రజల మనిషి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో మునిగి తేలిన కార్యకర్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) రాజకీయాల్లో నికార్సైన నాయకుడు, ప్రజా నాయకుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని ఆయన అభి మానులు, కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం గద్వాల ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గద్వాల నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రముఖులు, కులసంఘాలు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బండ్ల జ్యోతి దంపతులను అభిమానులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... అభివృద్ధే ధ్యేయంగా ముందుకు కొనసాగుతున్న ప్రజల మనిషి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని కొనియాడారు. అదే విధంగా ఎమ్మెల్యే పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పేదలకు ఆకలితీర్చేందుకు ఏర్పాటు చేసిన రూ.5 భోజనం క్యాంటీన్ ను గద్వాల ఎమ్మెల్యే సందర్శించారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ లకు ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ని ఉచితంగా వికాలంగుల సౌకర్యం కోసం ఆయన ఏర్పాటు చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల బంధువులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బాలసదన్ లో అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు స్థానిక నాయకులు నిర్వహించారు. ఎమ్మెల్యే కు పలువురు కూలర్ లు, ఫ్యాన్ లు,నోటు పుస్తకాలు ఆయనకు అందించడంతో వాటిని సంక్షేమ హస్టల్స్ కు వితరణ చేశారు.

**ధరూర్ లో....**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ధరూర్ మండల బికేఎంఆర్ సైన్యం ఆధ్వర్యంలో కేజీబివి పాఠశాల , బీసి హస్టల్ విద్యార్థులకు గ్రీజర్ వాటర్, ఇన్వర్టర్స్ చేతుల మీదుగా వితరణ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎయిర్ గన్ పేల్చి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



పత్తి పంటలో పనిచేస్తున్న బాలికలతో మాట్లాడుతున్న గట్టు స్పెషల్ ఆపీసర్ డాక్టర్ ప్రియాంక

## పోలంబాట పట్టిన మండల స్పెషల్ ఆఫీసర్

### పత్తి చేను వద్దు.... చదువే సంస్కారం.. గట్టు స్పెషల్ ఆపీసర్ డాక్టర్ ప్రియాంక

గద్వాల(గట్టు), సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం)మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ గట్టు మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైనటువంటి పలు అంశాలు వివరించారు. గట్టు మండల ఎంపీడిఓ చెన్నయ్య, తహసిల్దార్ సరిత రాణి, విద్యాశాఖ అదికారి నరసింహులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల జరుగుతున్న నష్టాలు ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు మొదలుగా అంశాలపై పలు షార్ట్ ఫిలిమ్స్ డిజిటల్ ద్వారా చూయించి వాటిని పూర్తిగా క్షుణ్ణంగా వివరించారు. సమావేశపు అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక కు గట్టు తహసీల్దారు ఎంపీడీవో, ఎంఈఓకు సన్మానం చేశారు. విద్యార్థులకు రెండవ జత ఏకరూప దస్తులను విద్యార్థులకు ఆందాజేశారు. పత్తి పొలాలు సందర్శించి పొలం లో పనిచేస్తున్న విద్యార్థులను బడికి రావాల్సిందిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక కోరాదు. చదువు వలనే కుటుంబానికి సంస్కారం ఏర్పాడి బతుకులు మారు తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పీ.సి చైర్మన్ లక్ష్మి, కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఉపాద్యాయులు నారాయణ రాజేష్ కుమార్, శ్రీకాంత్ సమాఖ్య సభ్యులు సుజాత లక్ష్మి, శ్రీలేఖ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

శంషాబాద్, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) శంషాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమత్తు ల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా తెలిపారు. శంషాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని మధురా నగర్ ఫీడర్, 11 కె వి శంషాబాద్ ఫీడర్‌లో ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 వరకు మధుర నగర్, శ్రీనివాస కాలనీ, ఆదర్శ్ నగర్, శంషాబాద్, హుడా కాలనీ సిద్దంతి, ఆర్‌బి నగర్, కొత్వాల్‌గూడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



## బదిలీపై వెళ్తున్న కొత్త కోట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ హైమావతిని సన్మానించిన మాజీ జెడ్పీటిసి విశ్వేశ్వర్

కొత్తకోట, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం): బదిలీ పై వెళ్తున్న కొత్త కోట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ హైమావతి నూతనంగా విధుల్లో చేరిన ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ ని శాలువా తో సన్మానం చేసి మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాజీ జడ్పీటీసీ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ తిరుపతయ్య , వినోద్ సాగర్ తదితరులు ఉన్నారు.



## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ పి జే బాబు

కొత్తకోట, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు అధ్యక్షులు డాక్టర్ పి జె బాబు గా నియమితులైన సన్ రైజర్స్ వాకింగ్ క్లబ్ అధ్యక్షులు ఉమ్మడి కొత్త కోట మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ పి జె బాబు కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉమ్మడి జిల్లాలో మాదిగలకు 14% రిజర్వేషన్ ఇవ్వాలి

### ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

కొత్తకోట, సెప్టెంబర్21(ప్రభాత ఉదయం): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో ఎస్సీ జనాభాలో 90 శాతం ఉన్న మాదిగలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా శనివారం మాదిగ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ ఆధ్వర్యంలో కొత్తకోటకు చేరుకుంది. ముందుగా పట్టణ చౌరస్థలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. మాదిగలు అధికంగా ఉన్నా మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఉద్యోగాలు భర్తీ చేసే అధికారం కలెక్టర్ ఉంటుందని అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం 14 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీకి విజ్ఞప్తి చేశారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లా కేంద్రాలలో మాదిగల మేలుకొలుపు యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సామాజిక వర్గ కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిథ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నా జాతి రిజర్వేషన్ అమలుపై ఇంకా మేల్కొలేదని దీనిపై పూర్తిగా అవగాహన కల్పించేందుకు జిల్లాల వారీగా యాత్ర చేపట్టామని సూచించారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి నా జాతి అన్నిటికి దూరం అవుతూనే ఉందని విద్య, రాజకీయం, ఆర్థిక, అన్నిరంగాల్లో పూర్తిగా వెనకబడి ఉందని ఇప్పటికైనా రిజర్వేషన్ అమలు పారదర్శకంగా జరగాలని సూచించారు. ఈనెల 30న ముగింపు సభ భువనగిరి లో ఉంటుందని మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, ఉమ్మడి జిల్లాల బిఆరెయిస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయోజ్, మాజీ సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి, సుభాష్, సుజ్ఞానం,అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఇశ్రాయిల్, సత్యన్న, కృపాదానం, జెకే రాజు, పద్మనెహ్రు, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి: డాక్టర్ పిడమర్తి రవి

శంషాబాద్, సెప్టెంబర్ 21( ప్రభాత్ ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారిగ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలు కొలుపు యాత్రలో భాగంగా మూడవరోజు శనివారం యాత్ర శంషాబాద్ చేరుకున్నది. పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పిడమర్తి రవి పూల మాల వేశారు. అనంతరం మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా నాయకుడు గుంటి ప్రవీణ్ కుమార్ ( మిట్టు ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లో పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అని పేర్కొన్నారు. ఈ కమిటీ మాదిగ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా గద్వాల్ జిల్లాలలో యాత్ర ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని ఆయన అన్నారు. . కార్యక్రమంలో, జీపి పాల్సన్,యండి మహ్మద్ నజీరుద్దీన్,మత్క రామేష్,శ్రీనివాస్, మధు, ప్రశాంత్, దేవదాస్, దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య,మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వీర తెలంగాణ సాయుధ పోరాట శౌర్య యాత్రను జయప్రదం చేయండి

కొత్తకోట, సెప్టెంబర్ 21(ప్రభాత ఉదయం) ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు కె.వెంకటేష్ మదనపురం మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు కే 543 వెంకటేష్ మాట్లాడుతూ. వీర తెలంగాణ సాయుధ పోరాట వీరుల త్యాగాలు ప్రజానాట్యమండలి కళాకారుల చేత తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సౌరయాత్రను నిర్వహిస్తున్నాము అట్లాగే మన వనపర్తి పట్టణానికి సెప్టెంబర్ 22వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు దాచర్ల లక్ష్మయ్య ఫంక్షణాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్ర కళాకారుల చేత భూమికోసం భుక్తి కోసం జరిగిన పోరాటాన్ని కండ్లకు కట్టినట్లుగా మన ముందు నాటికను ప్రదర్శించబోతున్నారు ప్రజానాట్యమండలి కళాకారులు రజాకారుల దాడుల్లో నేలకొరిగిన అమరవీరుల త్యాగాలు కళాకారుల గొంతులో ఆకాశాన్ని అంటున్నాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు కామ్రేడ్ నందిమల్ల రాములు (ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు) కామ్రేడ్ పి మధు గారు (మాజీ పార్లమెంటు సభ్యుడు) కామ్రేడ్ జాన్ వెస్లీ గారు (కెవిఎస్ రాష్ట్ర కార్యదర్శి) కామ్రేడ్ టీ సాగర్ గారు. (రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి) కామ్రేడ్ ఎం డి జబ్బర్ (సిపిఐఎం జిల్లా కార్యదర్శి) ముఖ్య అతిథులుగా తుడి మెగా రెడ్డి




(శాసనసభ సభ్యులు వనపర్తి) జిల్లెల చిన్నారెడ్డి , (ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు) తిరుపతయ్య సాగర్) (సాగర సంగం జిల్లా అధ్యక్షులు) ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు. ఆనందు కట్ట నరసింహ. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ గారు కట్ట. నరసింహ గారు . హాజరవుతారు ఈ కార్యక్రమాన్ని లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటేష్ డప్పు కళాకారులు కే చెన్నయ్య చిరంజీవి సుధాకర్ రాజు..మొగిలి కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం వెంకట రాములు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.